# మహిళల్లోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు

- **గుంటూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండిండెంట్ ఎన్.అన్నపూర్ణ**
- **అవకాశాల కోసం ఎదురుచూడొద్దు : గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బీ.కరుణ**
- **విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ముందస్తు ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవ వేడుకలు**

మహిళల్లోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు ఉంటాయని గుంటూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండిండెంట్ ఎన్.అన్నపూర్ణ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది మహిళా దినోత్సవ వేడుకలను '' డిజిట్‌ఆల్– ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ₹ అనే ఇతివృత్తంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండిండెంట్ ఎన్.అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలు జీవితంలోను, సమాజంలోని సమస్యలపై గట్టిగా పోరాడాలని తెలిపారు. మహిళలు ఎప్పుడూ కూడా తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. తమ బలాలను పెంచుకుంటూ బలహీనతలను అధిగమించాలన్నారు.

## అవకాశాల కోసం ఎదురుచూడొద్దు : గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బీ.కరుణ

మహిళలు అవకాశాల కోసం ఎవరి కోసమో ఎదురుచూడొద్దని, విజ్ఞానం, నైపుణ్యం పెంచుకుంటే స్త్రీలు ఏదైనా సాధించొచ్చని గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బీ.కరుణ పేర్కొన్నారు. ఎందరో మహిళలు దేశ

నాయకులుగా చరిత్ర సృష్టిస్తూ, జాతి దశను, దిశను మార్చేస్తున్నారని తెలిపారు. స్త్రీలు స్వతహాగా శక్తి స్వరూపులని తెలియజేసారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, అధ్యాపకులకు బహుమతులను అందజేసారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజ్‌మెంట్ స్టడీస్ డిపార్ట్‌మెంట్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ మీద రూపొందించిన ప్రత్యేకమైన ''మనోజ్ఞ'' మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.